విశాలాంధ్ర గుంటూరు జిల్లా

వైద్యశాలలో ప్రభుత్వ ఉద్యోగుల సమావేశం

విశాలాంధ్ర, తెనాలి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్, తెనాలి యూనిట్ సంఘ సమావేశం ప్రభుత్వ వైద్యశాలలో శనివారం జరిగింది. యూనిట్ అధ్యక్షులు యస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్, మెడికల్ లీవ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, ఉద్యోగుల పి.ఆర్.సి.కి సంబంధించిన ఐ.ఆర్.ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 17వ తేదీన జరిగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా అసోసియేషన్ ఎన్నికల గురించి సభ్యులతో కలిసి చర్చించారు. కార్యక్రమంలో యూనిట్ సెక్రటరి కె.సౌజన్య, జి.వి.యచంద్రరావు, డి.శ్రీనివాసరావు, యస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 77వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రజలకు ఎంతో మేలు చేసిందని తిరిగి మళ్ళీ పార్టీని ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగశౌర్య, శశిధర్, సిద్దెల రామకృష్ణ, పూర్ణచంద్రరావు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మరియమ్మకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-తాడేపల్లి : చిర్రావూరు గ్రామానికి చెందిన మట్లపూడి మరియమ్మ" ఇంటిలో శనివారం గ్యాస్ లికై మంటలు చెలరేగాయి. దీంతో ఇళ్ళు పూర్తిగా కాలిపోయింది. టీడీపీ చిర్రావూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు విషయం తెలుసుకుని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలియజేశారు. వెంటనే తాడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు వీరిశెట్టి శ్రీనివాసరావు, జనసేన నాయకుల ద్వారా ఆ కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందచేశారు. టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు మాట్లాడుతూ మట్లపూడి మరియమ్మ కుటుంబం ఇంటిని ఆస్తి నష్టం కోల్పోవడం చాలా బాధాకరమని, భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ సహాయ సహకారాలు ఆ కుటుంబ సభ్యులకు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ, జనసేన, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

స్మార్ట్ బ్రిడ్జి ఏడ్యు టెక్ కంపెనీతో కేహెచ్ఐటీ అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు శివారులో నెలకొన్న కళ్లం హరనాథరెడ్డి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ నందు ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ స్మార్ట్ బ్రిడ్జి ఏడ్యు టెక్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల డైరెక్టర్ డా.మొవ్వ ఉమాశంకర రెడ్డి తెలిపారు. ఈ ఎంఓయు (అవగాహన ఒప్పందం) లో భాగంగా స్మార్ట్ బ్రిడ్జి ఏడ్యు టెక్ కంపెనీ కళ్లం హరనాథరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లుతో పాటు మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని కంపెనీ ప్రతినిధి జయ ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి, కళాశాల ఉపాధికల్పన అధికారి డాక్టర్ పిఎల్ మాధవ రావు, ఇంజనీరింగ్ విభాగ అధిపతులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగింపునకు చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సీసీఎల్‌ఏ నూతనంగా జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 20 సంవత్సరాలు పైబడిన అసైన్డ్ భూములను నిషేదిత జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి మండల తహశీల్దార్లకు సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జిల్లాలోని మండల తహశీల్దారు అధికారులతో సంయుక్త కలెక్టర్ రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు, గుంటూరు ఆర్డీవో శ్రీకర్‌తో కలసి 20 సంవత్సరాలు దాటిన అసైన్డ్ భూములను నిషేదిత జాబితా నుంచి తొలగించే అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ సీసీఎల్ఏ నూతనంగా జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 20 సంవత్సరాలు పైబడిన అసైన్డ్ భూములను నిషేదిత జాబితా నుంచి తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. జగనన్న భూహక్కు -భూ రక్ష కార్యక్రమం ద్వారా జిల్లాలో చేపడుతున్న రీ సర్వేను షెడ్యూల్ ప్రకారం వేగవంతం చేయాలన్నారు. ఎస్ఎస్ఆర్ 2024 కు సంబంధించి అందిన క్లెయిమ్స్‌ను రాష్ట్ర ఎన్నికల అధికారి జారీ చేసిన నూతన సూచనల ప్రకారం పరిష్కరించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు.

తాడేపల్లిలో కేంద్ర బృందం పర్యటన

విశాలాంధ్ర-తాడేపల్లి: మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని శనివారం తాడేపల్లి 7, 11 వ అంగన్వాడీ కేంద్రాలను కేంద్ర బృందం సభ్యులు శనివారం పరిశీలించారు. ఆ కేంద్రాల్లో వారు టేక్ హెూం రేషన్ (టీహెచ్ఆర్) విధానం, పోషణ ట్రాకర్ యాప్‌లో వివరాలను తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎంతమంది పిల్లలు ఉన్నారు, వారికి అందుతున్న పోషకాహారం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు సక్రమంగా అమలవుతున్నాయా లేదా తదితర విషయాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి, తాడేపల్లి తహసీల్దార్ నాగిరెడ్డి, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకోవాలి: ముప్పాళ్ల

విశాలాంధ్ర-దుగ్గిరాల : రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా మండల కేంద్రమైన దుగ్గిరాలకు చెందిన రైతు తుల్లిమిల్లి బసవపున్నారావు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యలను సీపీఐ నాయకులు శనివారం పరామర్శించారు. బసవపున్నారావు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల మాట్లాడుతూ బసవ పున్నారావు ఆరు ఎకరాలు కౌలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. గతంలో యార్డ్‌లో గుమస్తాగా విధులు నిర్వహిస్తూ పనులు లేకపోవడంతో నాలుగు సంవత్సరాలుగా పొలాన్ని కౌలుకు తీసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని అన్నారు. ఇటీవల వచ్చిన తుపాను వలన రాష్ట్ర మొత్తంలో 20 జిల్లాల్లో పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. బసవపున్నారావు రూ.2 లక్షల పెట్టుబడి పెట్టి పంట సాగు చేశాడని, అయితే తుపాను వలన పంట దెబ్బతిని చేతికి రాకపోవడంతో దిగులుతో మానసిక ఒత్తిడికి గురై చేలో పురుగు మందు తాగి చనిపోయాడని వివరించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలని ముప్పాళ్ల డిమాండ్ చేశారు. కౌలు రైతు బసవపున్నారావు పిల్లలను పాఠశాలల్లో చదివించి, భార్యకు ఉపాధి కల్పించాలన్నారు. రాష్ట్రంలో నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి రూ.30 వేలు, వాణిజ్య పంటలకు రూ.50 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ మిచౌంగ్ తుపాను బసవ పున్నారావును బలి తీసుకుందన్నారు. తుపాను వలన మంగళగిరి నియోజకవర్గంలో వేలాది ఎకరాల పంటలు నీట మునగడంతో రైతు కుటుంబాలు రోదిస్తున్నాయన్నారు. ఆత్మహత్యల పరంపర బసవపున్నారావుతో ప్రారంభమైందని, ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. పంటలు నష్టపోయిన రైతాంగానికి వారు పెట్టిన పెట్టుబడి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో రైతుల ఆత్మహత్యలు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, నష్టపోయిన రైతాంగానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఏఐటీయూసీ అధ్యక్షులు చిన్ని సత్యనారాయణ పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల ప్రాణాలు కాపాడండి

విశాలాంధ్ర-గుంటూరు : అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు జరిపి వారి ప్రాణాలు కాపాడాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్, నగర గౌరవాధ్యక్షులు, సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రిలు డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర సాంబశివరావు అధ్యక్షతన జరుగుతున్న అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్ష శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన కేతినేని అగస్టీన్, కోట మాల్యాద్రిలు మాట్లాడుతూ చివరి బాధితునికి చివరి పైసా చెల్లించే వరకు సీపీఐ అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందే అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఏ రాజకీయ పార్టీ మేనిఫెస్టోలో అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఉంటామని హామీ ఇస్తారో వారికే ఓట్లు వేసి ప్రభుత్వాన్ని ఎన్నుకుంటామని స్పష్టం చేశారు. అగ్రిగోల్డ్ కంపెనీ భారీ ఆర్థిక కుంభకోణానికి పాల్పడితే, బాధితులు రోడ్డున పడ్డారని, ఏ రాజకీయ పార్టీ నాయకులు పట్టించుకోని పరిస్థితిలో సీపీఐ అండదండలతో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పోరాటం కొనసాగించిందని గుర్తుచేశారు. ఆ సమయంలో బాధితుల దీక్షా శిబిరంలో ఆనాడు రాష్ట్రంలో పర్యటిస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో అగ్రిగోల్డ్ బాధితుల బాధలన్నీ తీర్చేస్తానని హామీ ఇచ్చారన్నారు. కానీ అధికారంలో వచ్చిన తర్వాత అసోసియేషన్ అనేక పోరాటాలు చేస్తే రూ.10 వేలు, రూ.20 వేల లోపు డిపాజిట్ల వారికి కొంత మందికి మాత్రమే రూ.906 కోట్లు ఇచ్చి అరకొర సాయం చేయడం జరిగిందన్నారు. పెద్ద మొత్తంలో కట్టిన డిపాజిటర్లకు మొండి చెయ్యి చూపారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ యాజమాన్యం వల్ల నష్టపోయిన బాధితులందరికి చివరి రూపాయి వరకు ప్రభుత్వమే ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అగ్రిగోల్డ్ బాధితుల కుటుంబ సభ్యులు మొత్తం కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రభుత్వాన్ని గద్దె దించే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షేక్ కరిముల్లా, నాగరాజు, ప్రసాద్ బాబు, ఏవీ రావు, రామారావు, మస్తాన్‌వలి, అప్పారావు, ఖాజా, గౌస్ బాషా, జీవీ రమణ, సుబ్బారెడ్డి, ధనలక్ష్మి, వంశీ, రావుల అంజిబాబు, దేవనాయక్, నూతలపాటి వెంకటేశ్వరరావు, రామచంద్రుడు, జగన్నాథం, చెవుల పున్నయ్య, జంగాల చైతన్య, బందెల నాసర్ జీ, సుబ్బారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పేదలకు విశిష్ట వైద్య సేవలు అందించడమే ధ్యేయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అభివృద్ధికి నోచుకోని పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు వైద్య పరంగా విశిష్టమైన సేవలు అందించటమే తమ లక్ష్యమని ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ నాగూర్ బాషా పేర్కొన్నారు. కేర్‌వెల్ హాస్పిటల్ పేద ప్రజలకు అందిస్తున్న సేవలలో భాగంగా శనివారం స్థానిక గుంటూరువారి తోట 7వ లైన్‌లో ఉన్న కేర్‌వెల్ హాస్పిటల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లివర్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న పేషంట్లకు రూ.10వేలు విలువ గల ఫైబ్రోస్కోన్ ద్వారా 70మంది పేషంట్లకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ పరీక్షలతో పాటు అవసరమున్న వారికి ఉచితంగా కూడా మందులు అందజేశారు. మేము ఏ ఉద్దేశ్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని పెట్టామో ఆ ఉచిత వైద్య శిబిరాన్ని గుంటూరు, ఆ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకున్నందుకు కేర్‌వెల్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్.గౌస్ బాషా సంతోషం వ్యక్తంచేశారు. మరికొద్ది రోజుల్లో మరో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు చెప్పారు. మీకున్న సందేహాలను నివృత్తి చేసుకోవాలనుకున్న వారు 83417 13713, 98547 57999 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

అక్రమాలన్నింటికీ అవినీతే ఆధారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దేశంలో జరుగుతున్న అక్రమాలన్నింటికీ అవినీతే ఆధారమని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి డాక్టర్ టి.సేవకుమార్ అన్నారు. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ-ఆంధ్రప్రదేశ్, అమరావతి సాహితీ మిత్రులు సంయుక్తంగా స్థానిక బ్రాడీపేటలో ఉన్న ఎస్‌హెచ్ఓ సమావేశ మందిరంలో అవినీతి వ్యతిరేక కవి సమ్మేళనం శనివారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సేవ కుమార్ మాట్లాడుతూ రాజకీయాల అవినీతితో పాటు నోటుకు ఓటు అమ్ముకోవడం కూడా భయంకర అవినీతి అని గుర్తు చేశారు. అవినీతి అనేక రకాలుగా ఉందని, మానవ అనుబంధాలతో పాటు మనుషులను బతికించే గాలి, నీరు, ఆహారం కూడా కలుషితం అవుతాయని అన్నారు. మానవ జాతి అంతరించిపోతుందని, మనుషులు మౌనంగా ఉండటం ప్రమాదకరమన్నారు. స్వతంత్ర ఉద్యమంలా మరో మహోద్యంగా అవినీతి వ్యతిరేక ఉద్యమం రావాలని పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లాకు చెందిన జాగరాపు శంకరరావు రూ.5వేలు ప్రథమ బహుమతిని, శ్రీకాకుళం జిల్లాకు చెందిన కుప్పిలి వెంకట రాజారావు రూ.3వేలు ద్వితీయ బహుమతి, పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన దుర్గం సునీత రూ.2వేలు తృతీయ బహుమతి అందుకున్నారు. ప్రముఖ సాహితీవేత్త రావెల సాంబశివరావు కవితల పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. అమరావతి సాహితీ మిత్రులు అధ్యక్షులు డాక్టర్ రావి రంగారావు సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పింగళి భాగ్యలక్ష్మి, పలువురు కవులు పాల్గొన్నారు.

సమసమాజ స్థాపనకు కులగణన అవశ్యం

విశాలాంధ్ర-గుంటూరు : సమసమాజ స్థాపన జరగాలంటే కులగణన జరగాలని చర్చా కార్యక్రమంలో పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. వైఎస్సార్ ఇంటలెక్చువల్ ఫోరం, అవర్ స్టేట్ అవర్ లీడర్ వ్యవస్థాపకులు జి.శాంతమూర్తి ఆధ్వర్యంలో ఏపీ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అధ్యక్షతన గుంటూరు మహాత్మాగాంధీ కళాశాలలో కులగణన-చర్చా కార్యక్రమం శనివారం సాయంత్రం జరిగింది. మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, ఏపీ మైనారిటీ వైస్ ఛైర్మన్ డేవిడ్, రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ జొనాథన్ శామ్యూల్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎం.శేషగిరిరావు, డాక్టర్ చక్రపాణి, గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ షేక్ సజీలా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామాజిక సాధికారత సాధించాలంటే కులగణన జరగాలని సూచించారు. ప్రధానంగా ప్రతి సామాజిక వర్గం వారికి విద్యను అందించాలని, ఆర్థికంగా, సామాజికంగా ప్రతి సామాజిక వర్గం వారు అభివృద్ధి చెందినప్పుడే సుపరిపాలన దిశగా అభివృద్ధి చెందుతామని అన్నారు.

పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మిచౌంగ్ తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలతో ఫిరంగిపురం మండలంలోని నెదురుపాడు గ్రామంలో మిర్చి పంట పొలాలను భారతీయ జనతాపార్టీ జిల్లా మండల నాయకులు శనివారం పరిశీలించారు. నుదురుపాడు, వేమవరం గ్రామ సచివాలయాల్లో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్య క్రమంలో పాల్గొని అనంతరం మండలంలో దబ్బ తిన్న రైతుల పంట పొలాలను మండల పార్టీ అధ్యక్షులు గొర్రెపాటి చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో జిలా, మండల నాయకుల బృందం వనమా సరేంద్ర, చందు సాంబశివరావు, ఈదర శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, కంతేటి బ్రహ్మయ్య శ్రీనివాసరావు, రావూరి నారాయణరావు, యమ్మాజీ హనుమంతరావు, తదితరులు పొలాను పరిశీలించి పంటలు వర్షాలకు దెబ్బతిని నష్టపోయిన రైతులకు భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నదాతలకు బరోసా ఇచ్చారు. అనంతరం ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం గురించి రైతులకు అవగాహన కల్పించారు.

కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన అవసరం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రజలకు ప్రవేశపెట్టి వివిధ రకాల పథకాల గురించి అధికారులు అవగాహన కల్పించడం ఎంతో అవసరమని జడ్పీ సీఈవో మోహన్‌రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై మండలంలోని నుదురుపాడు, వేమవరం గ్రామాల్లో ప్రజలకు అవగాహన సదస్సు కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సీఈవో మాట్లాడుతూ మండలంలోని వివిధ శాఖలకు చెందిన 17 రకాల పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళాల్సిన భాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నాగమల్లేశ్వరి, శివకుమారి, మండల జిల్లా బిజెపి నాయకులు వనమా సరేంద్ర, చందు సాంబశివరావు, ఈదర శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, శ్రీనివాసరావు, రావూరి నారాయణరావు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సమావేశం

విశాలాంధ్ర-దుగ్గిరాల : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం దుగ్గిరాల యూనిట్ సమావేశము శనివారం సాయంత్రం దుగ్గిరాలలో నిర్వహించారు. ప్రమోషన్‌పై వెళ్లిన వారి స్థానంలో దుగ్గిరాల యూనిట్ కార్యవర్గంలో కార్యదర్శిగా టి.మనోహర్ రెడ్డి కొల్లిపర రెవెన్యూ డిపార్ట్మెంట్ వారిని, ఉపాధ్యక్షులుగా ఎస్ఎం వలి ఖజానా శాఖ దుగ్గిరాల వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి యూనిట్ అధ్యక్షులు అందె బాలచంద్రమౌళి, సహా అధ్యక్షులు గుంటూరు పూర్ణప్రసాద్, వంకదార సుబ్బారావు, తెనాలి యూనిట్ సహాధ్యక్షులు శివరాత్రి శ్రీనివాసరావు, సిహెచ్ఓ ఎస్.జానమ్మ, సంయుక్త కార్యదర్శి బొల్లంపల్లి బుజ్జి, బత్తుల సుజాత, ఎస్.శ్రీనివాసరావు, కె.నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉరకెత్తిన పంట పొలాలు

విశాలాంధ్ర-తాడికొండ : ఇటీవల కురిసిన వర్షాలు కారణంగా పంట పొలాలు ఉరకెత్తాయి. వర్షం ధాటికి వరి, పత్తి, సెనగ, మిర్చి, జొన్న, మొక్కజొన్న, మినుము, పెసర మొదలైన పంటలు దెబ్బతిన్నాయి. నేటికీ కొన్ని పొలాలు నీటి నుంచి బయటపడలేదు. పంటలు నీళ్లల్లో నానుతున్నాయి. పంటకు పెట్టిన పెట్టుబడులు సైతం వచ్చే పరిస్థితి లేదని, అకాల వర్షం తమను నిలువునా ముంచిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఏపీటీఎఫ్ మండల అధ్యక్షునిగా ఖుద్దూస్

విశాలాంధ్ర-పొన్నూరు : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పొన్నూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎంఎం ఖుద్దూస్, మల్లంపాటి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పొన్నూరు పట్టణ మండల శాఖలతో పాటు కాకుమాను మండల శాఖ సభ్యుల విస్తృత సమావేశం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలులో శనివారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఏపీటీఎఫ్ కార్యవర్గ ఎన్నికలకు ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు కె.బసవ లింగారావు నేతృత్వంలో ఎన్నికల అధికారులుగా ఎం.వెంకటేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఖలీద్‌లు వ్యవహరించగా ఎన్నికల పరిశీలకునిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాషా వ్యవహరించగా పొన్నూరు మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు వారు తెలిపారు. పొన్నూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎంఎం ఖుద్దూస్, మల్లంపాటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఏ.శ్రీనివాసరావు, కె.సరళ కుమారి, జె.శ్రీనివాసరావు, కార్యదర్శులుగా ఎం.శ్రీనివాసరావు, అన్వర్ బేగ్, కె.కస్తూరి, ఎస్.జార్జ్, ఆడిట్ కమిటీ చైర్మన్‌గా టి.అరుణ కుమార్, జిల్లా కౌన్సిలర్లుగా జి.శివరామకృష్ణ, కె.నరసింహారావు, పి.బాలకృష్ణ, కిషోర్ షా, షేక్ షహనాజ్, ఆర్.వెంకట్రావులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహకులు తెలిపారు. వీరిని పలువురు ఉపాధ్యాయ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు, పొన్నూరు పట్టణ, మండల, కాకుమాను మండలాల ఏపీటీఎఫ్ శాఖల బాధ్యులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యువత భవిష్యత్‌కు బాబు గ్యారెంటీ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వైసీపీ అధికారం లోకి వచ్చిన నాటి నుండి కక్ష రాజకీయాలు, వేధింపులు తప్ప ఈ రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి, ఉద్యోగాల పేరుతో వాలంటీర్లను ఇచ్చి వంచిన చేసిన ముఖ్యమంత్రి జగన్‌ని గద్దె దించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుంటే యువత భవిష్యత్‌కు గ్యారెంటీ దొరుకుతుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర తెలిపారు. శనివారం గుంటూరు 30వ డివిజన్ లోని హనుమాన్ నగర్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమానికి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నానీ) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసిపి ప్రభుత్వ హయాంలో వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయని, కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు తరలించారు అని, మళ్లీ ఈ రాష్ట్రం బాగుపడాలన్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్నా చంద్రబాబు నాయుడు లాంటి సమర్థుడైన నాయకుడిని ముఖ్యమంత్రిగా చేయాలని, మహానాడు వేదికగా చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కురంగి శ్రీనివాష్, పేరం అనిత, జనసేన డివిజన్ అధ్యక్షుడు దాసరి వెంకటేశ్వరరావు, షాహిద్ బాబు, ఏం సాయి, కోమటినేని వెంకటేశ్వరావు, నలకా శ్రీనివాస్రావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ముందుండాలి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు : డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు ముందుండాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి కోరారు. సీపీఐ 48వ డివిజన్ శాఖ సమావేశం శుక్రవారం రాత్రి జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కోట మాల్యాద్రి మాట్లాడుతూ డివిజన్‌లో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని, వీటిని పాలకులు, అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్ళి వాటి పరిష్కారానికి సీపీఐ నాయకత్వం చొరవ చూపాలన్నారు. అదేవిధంగా డివిజన్‌లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.

డివిజన్ కార్యదర్శిగా వెంకటేశ్వరరావు:

సీపీఐ 48వ డివిజన్ నూతన శాఖను ఏర్పాటు చేశారు.

15 మంది సభ్యులతో ఏర్పాటు చేసిన ఈ శాఖ నూతన కమిటీ ఐదుగురుని ఎన్నుకోగా... విరిగినేని వెంకటేశ్వరరావును కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది.

దస్తావేజులు పోయినవి

గుంటూరు జిల్లా తాడికొండ మండలం ముక్కామల గ్రామానికి చెందిన చిన్ని రామారావు, తండ్రి సాంబశివరావుకు చెందిన దస్తావేజు నెంబర్ 47/1979 సర్వే నెంబర్ 403/బి లో 43 సెంట్లు అలాగే దస్తావేజు నెంబర్ 10/1983 సర్వే నెంబర్ 423/1లో 49 సెంట్లు మెట్ట భూమి ఉన్నది. దానికి నంబంధించిన దస్తావేజులు ది.10-02-2023న ముక్కామల గ్రామం నుండి తాడికొండ చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకుకు ద్విచక్ర వాహనంపై వెళ్తుతుండగా ఎక్కడో జారిపోయినవి. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు తెలియపరచగలరు.

చిన్ని రామారావు, తండ్రి సాంబశివరావు
ముక్కామల గ్రామం,
తాడికొండ మండలం, గుంటూరు జిల్లా

ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని సాయికృష్ణ ఆధ్వర్యంలో వినూత్న నిరసన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో యువత విద్యార్థులు నిరుద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలు అయిన జాబు క్యాలెండర్, మెగా డీఎస్సీలు, రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఉన్న ఖాళీ పోస్టుల భర్తీ చేయకుండా నాలుగున్నరేళ్లుగా నిరుద్యోగులను మోసం చేసి మరో వందరోజుల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో యువజన ఓటర్లకు గాలం వేసేందుకు 'ఆడుదాం ఆంధ్ర ఇది అందరి ఆట' పేరుతో కేవలం ఎన్నికల ప్రచార్భాటం కోసం యువతలో నైపుణ్యాన్ని బయటకు తీస్తామని నిరుద్యోగుల పట్ల వైసీపీ ప్రభుత్వ మోసపూరిత వైఖరికి నిరసనగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష ఆధ్వర్యంలో జిల్లా ఉపాధి కార్యాలయం ఎదుట అడుగుదాం ఆంధ్ర 'ఇది ఉద్యోగాల వేట-నిరుద్యోగుల మాట' అని వ్రాసి ఉన్న టి షర్టులు ధరించి జాబులెక్కడ జగన్ పేరుతో ఉన్న బ్యాట్, పరిశ్రమలు పెట్టుబడులు ఉద్యోగ ఉపాధి నిరుద్యోగ భృతి ఎక్కడ అని వ్రాసి ఉన్న వికెట్లతో క్రికెట్ ఆడుతూ పూటగడవక వయోపరిమితి కోల్పోతున్న నిరుద్యోగ లోకానికి కావాల్సింది ఉద్యోగాలే కానీ ఆటలు కాదని "ఆడుదాం సరే-జాబులెక్కడ' జగన్ పేరుతో వ్రాసియున్న ప్లకార్డులతో నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంతో ముఖ్యమంత్రి జగన్ ఎవరి జీవితాలతో ఆడుకోబోతున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచార ఆర్భాటాలకోసం సచివాలయాలు సిబ్బందితో ఇంటికొకరు ఆడాల్సిందే లేకుంటే చూడాల్సిందే అంటూ పాల్గొనాలని ప్రజానీకానికి హుకుం జారీ చేసి టార్గెట్లు ఇచ్చి బలవంతపు రెజిస్ట్రేషన్లతో నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకొని క్షేత్ర స్థాయి సిబ్బందికి హెచ్చరికలు సస్పెన్షన్లు చేస్తున్నారు. ఆటల పోటీల కోసం వెచ్చించే ప్రమోషన్ ఖర్చులతో, జగన్ ఫొటోలతో ముద్రించిన టి షర్టులు, క్యాపులు పెట్టిన ఖర్చుతో రాష్ట్రంలో వివిధ నగరాలలో అధ్వానంగా మారిన శిథిలావస్థలకు చేసరిన స్టేడియాలను బాగు చేయవచ్చు అన్నారు. తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, షేక్ నాగుల్ మీరా బాబు, కిరణ్ యాదవ్, షేక్ షకూర్, మన్నెం శ్రీనివాస్ రావు, షేక్ రషీద్, యువత, విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గున్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 460 / 2020

Between:
UCO BANK, Main Branch, 9/1, Arundelpet, Guntur City, Guntur Dist, A.P. – 522 002. ...APPLICANT
AND
M/s. Sri Lakshmi Samba Siva Cotton Traders, Rep. by its Prop. Muppala Srinivasa Rao, & Others ...DEFENDANTS

To:
D-1: M/s. Sri Lakshmi Samba Siva Cotton Traders, Rep. by its Prop. Muppala Srinivasa Rao, S/o. Nageswara Rao, C/o. Surya Cotton Ginning Mill, R/o.Dr.No.8-209/1, Etukuru Road, Near Etukuru Bypass, Guntur.
D-2: Muppala Srinivasa Rao, S/o. Nageswara Rao.
D-3: Muppala Naga Raju, W/o. Srinivasa Rao.
Both D-2&D-3 are R/o.Dr.No.1-33-1, Flat No.502, 4th Floor, Brundaan Fortune Apartment, Udyog Nagar, Guntur-522 006.
D-4: Muppala Nageswara Rao, S/o. Janaki Ramaiah. R/o. Near Sivalayam, Kondepadu Village, Prathipadu Mandal, Guntur Dist.,

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **12-12-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 462 / 2020

Between:
UCO BANK, Main Branch, 9/1, Arundelpet, Guntur City, Guntur Dist, A.P. – 522 002. ...APPLICANT
AND
M/s. Sri Jyothi Cotton Traders, C/o. Yugameswara Cotton Ginning Mill, Rep. by its Prop. Nukala Subba Rao & Others ...DEFENDANTS

To:
D-1: M/s. Sri Jyothi Cotton Traders, C/o. Yugameswara Cotton Ginning Mill, Rep. by its Prop. Nukala Subba Rao, S/o. Venkat Rao, R/o. S S No.425, Near By Pass Road, Mahalakshmipuram, Etukuru Road, Guntur - 522 001.
D-2: Nukala Subba Rao, S/o. Venkat Rao, R/o. Flat No.501, 4th Floor, Chigurupati Elite, Vijaypuri Colony, 2nd Line, JKC College Road, near KKR Gowtham School, Guntur -522 006.
D-3: Nukala Bhagya Lakshmi, W/o. Venkata Rao.
D-4: Nukala Padma Surekha, W/o. Subba Rao, D-3 & D-4 are R/o. Dr.No.16-19-35, Tripuramalluvari Street, Old Guntur, Guntur-522 001.
D-5: Nukala Murahari Rao, S/o. Adi Seshaiah, R/o. Dr.No.6-106, Prathipadu, Guntur District.
D-6: Koonisetty Madhusudana Rao, S/o. Ramanja Neyulu. R/o.Dr.No.8-1, Prathipadu, Guntur Dt.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **12-12-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

నోటీసు

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సమస్యల పరిష్కార కమీషన్ గారి కోర్టు, విజయవాడలో
M.A No. 144/2023 in F.A No. 364/2022 in CC No. 102/2018
(గుంటూరు జిల్లా వినియోగదారుల ఫోరమ్ గుంటూరు వారి ఫైలు)

బిట్వీన్ :
ముఖ్య కార్యనిర్వహణాధికారి, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, సంయుక్త మ్యాన్షన్, బ్రహ్మంగారి మఠం వీధి, నాయుదుపేట, గుంటూరు. ...పిటీషనర్/అప్పిలెంట్/ఆపోజిట్ పార్టీ
మరియు
మెస్సర్స్ లాంగ్ లివ్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్, రి.బై. ఇట్స్ ప్రొప్రైటర్ కొలగాని రామారావు (డైడ్)మరియు 4 ఇతరులు
...రెస్పాండెంట్స్/రెస్పాండెంట్స్/కంప్లైనెంట్స్

టు:
ఆర్-2: కొలగాని సాంబ్రాజ్యం, భర్త. లేటు కొలగాని రామారావు.
ఆర్-3: కొలగాని శ్వేతా నాయుడు, తండ్రి. లేటు కొలగాని రామారావు.
ఆర్-4: కొలగాని షాలినీ నాయుడు, తండ్రి. లేటు కొలగాని రామారావు.
ఆర్-5: కొలగాని కౌశల్ కుమార్, తండ్రి.లేటు కొలగాని రామారావు.(ఆర్-4 & ఆర్-5 మైనర్లు అయినందున రి.బై గార్డియన్ తల్లి కొలగాని సాంబ్రాజ్యం) అందరి నివాసం డోర్.నెం. 11-6-64, రాజాగారితోట, 1వ లైను, గుంటూరు సిటీ & జిల్లా.

పైనెంబరు యమ్.ఏ.లో 2 నుంచి 5 రెస్పాండెంట్స్ అయిన మీకు పైస్టేట్ కమీషన్/శ్రీకోర్టు వారిద్వారా, నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున మీకు ఈపేపర్ ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా పైకోర్టు/స్టేట్‌కమీషన్ వారు ఆర్డరువేస్తూ ది. 12-01-2024కి వాయిదావేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉ॥గం॥10-30 ని॥లకు మీరు స్వయంగాగాని లేక మీ అడ్వకేటు ద్వారా గాని పై కమీషన్ వారి ఎదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కోవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీపరోక్షముందు విచారించి తీర్మానించబడును. (శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం) వాయిదా తేది. 12-01-2024.

కొల్లా శరత్ బాబు,
పిటీషనర్/అప్పిలెంట్ తరపు న్యాయవాది, గుంటూరు. సెల్: 9441077420

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయకుంటే పతనమే..

సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తానని చెప్పి గద్దెనెక్కిన జగన్ మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక వారి సమస్యలను పూర్తిగా విస్మరించా రని, రానున్న ఎన్నికల్లో బాధితుల ఆగ్రహానికి ఆయన గురికాకతప్పదని పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఎ.మారుతీవరప్రసాద్ ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయం ఎదుట అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒకరోజు సత్యాగ్రహ దీక్షను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమానికి అసోసియేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కె.మంత్రు నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ జగన్ మోహనరెడ్డి పాదయాత్రలో అగ్రిగోల్డ్ బాధితులకు అధికారం చేపట్టిన ఆరు నెలల్లోగా వడ్డీతో సహా డిపాజిట్లను చెల్లించి పూర్తి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని, కానీ మూడున్నర లక్షల మందికి కేవలం రూ.96 కోట్ల మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొన్నారని విమర్శించారు. బాధితులు ఎంతో ఆశగా చూస్తున్నారని, తక్షణమే న్యాయం చేయాలని కోరారు. అగ్రిగోల్డ్ సంస్థ దివాలా తీసినట్టు యాజమాన్యం ప్రకటించడంతో ఏజెంట్లు, ఖాతాదారులు అనేకమంది ఆత్మహత్యల పాలయ్యారని, రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం నవరత్నాలు ప్రకటించిన ముఖ్యమంత్రి అగ్రిగోల్డ్ కంపెనీ చేతిలో మోసపోయిన బాధితుల సమస్యను నవరత్నాల్లో పదో అంశంగా మేనిఫెస్టో చేర్చి న్యాయం చేస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరుగకపోతే పాలక ప్రభుత్వాలపై సమర శంఖం పూరిస్తామని, ఇందుకు సంబంధించిన కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడించారు.

కేసీఆర్‌కు పట్టిన గతే జగన్‌కు కూడా..

అహంకారంతో, అధికారం ఉందని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. అగ్రిగోల్డ్ బాధితులు తమకు ఇచ్చిన హామీని అమలు చేయాలని శాంతియుత నిరసనలు చేస్తే హౌస్ అరెస్టులు చేస్తున్నారని, కనీసం నిరసన వ్యక్తం చేయకుండా పోలీసులను ఉసి గొల్పుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అగ్రిగోల్డ్ బాధితులకు బాధిత కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇస్తానని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రకటించి కూడా నేటికీ అమలు జరపలేదన్నారు. గతంలో రూ.5లక్షలు ఇచ్చిన వారికి మరో రూ.5లక్షలు ఇవ్వాలని, గతంలో లబ్ధి పొందని వారికి రూ.10లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు ఆధ్వ ర్యంలో అగ్రిగోల్డ్ బాధితులు సమిష్టిగా ఉండి హక్కులను సాధించుకుందామన్నారు. నిరంకుశంగా వ్యవహరిస్తే రానున్న ఎన్నికల్లో తెలంగాణాలో కేసీఆర్‌కు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబా బు, సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం.రాధాకృష్ణ, సీపీఎం డివిజన్ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఇనగంటి జగదీష్, రాష్ట్ర మహిళా కార్యదర్శి షేక్ జరినా సుల్తానా, నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రమణ్యం, లోక్‌సత్తా నాయకులు మురికిపూడి ప్రసాద్, ఏపీ గిరిజన హక్కుల ఐక్యవేదిక అధ్యక్షుడు బి.శ్రీను నాయక్, జనక్రాంతి అధ్యక్షుడు షేక్ గౌస్, ప్రజా సంఘాల నాయకులు వంజా ముత్తయ్య, అడపా మోహన్, షేక్ అల్లాబక్షు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, ఏవైఐఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, ఏపీ మహిళా సంఘం ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, పట్టణ కార్యదర్శి లలిత, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు, బొంతా భగత్ సింగ్, అసోసియేషన్ నాయకులు ఎస్‌కె కరిముల్లా, టి.ఆదిశేషమ్మ, సొలస శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులను ఇబ్బంది పెట్టిన ప్రభుత్వాలు మారడం ఖాయం : ఎస్టీయూ

విశాలాంధ్ర-సత్తెనపల్లి: రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్, సత్తెనపల్లి ఏరియా పరిధిలోని సత్తెనపల్లి, ముప్పాళ్ళ, రాజుపాలెం, బెల్లంకొండ శాఖల నూతన వార్షిక కౌన్సిల్ సమావేశం పట్టణంలోని బాలికోన్నత పాఠశాల యందు సత్తెనపల్లి ప్రాంతీయ కార్యదర్శి షేక్ మహబూబ్ సుభాని(సుబ్బు) అధ్యక్షతన జరిగినది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్టీయూ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ జోసెఫ్ సుధీర్ బాబు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మికుల సంక్షేమాలను, ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తే భంగపాటు తప్పదని, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ ప్రభుత్వ అనుభవాల దృష్ట్యా తక్షణమే వారి ఆర్థిక ప్రయోజనాలను కాపాడేలా చర్యలను సమీక్షించి ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి తనిఖీల పేరుతో విద్యార్థుల ఎదుట విద్యాశాఖ అధికారులను, ఉపాధ్యాయులను నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ సంబంధిత వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ మానసిక క్షోభకు గురి చేస్తున్నారని తక్షణమే వారి తీరు మార్చుకోకపోతే ఉద్యమాల ద్వారా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎం సుభాని మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దు చేయాలని, ఓపిఎస్‌ను పునరుద్ధించాలని కోరారు. ఉపాధ్యాయులను ఇబ్బంది పెడితే తెలంగాణ ఫలితాలే ఇక్కడ కూడా పునరావృతం అవుతాయని హెచ్చరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు జే గంగాధర్ బాబు మాట్లాడుతూ కేజీబీవీ, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు గైకొనాలని కోరారు. పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎల్‌వి రామిరెడ్డి మాట్లాడుతూ 117 జీవోను వెంటనే రద్దుచేసి, విద్యా వ్యవస్థను కాపాడాలని, అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని కోరారు. గుంటూరు జిల్లా అధ్యక్షులు డి పెదబాబు మాట్లాడుతూ నెలవారి ప్రమోషన్ షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని, దీర్ఘకాలికంగా ఉన్న మున్సిపల్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని కోరారు. పలనాడు జిల్లా ప్రధాన కార్యదర్శి యు చంద్రజిత్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాల పునర్వ్యవస్థీకరణ తరువాత ఏపీ జీఎల్ఐ, పీఎఫ్ నగదు ఉపాధ్యాయులు అకౌంట్ నందు జమలు కావడం లేదని, ఆర్ఎంఎస్‌ఏ లో ఉన్న టెక్నికల్ సమస్యలను వెంటనే పరిష్కరించి ఆర్థిక ప్రయోజనాలను కాపాడాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటివరకు తనిఖీల పేరిట ఇచ్చిన సస్పెన్షన్లను మెమోలను ఇంక్రిమెంట్లు నిలుపుదల చేసేలా ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే రద్దుచేసి, ఉపాధ్యాయ వర్గంలో ఆత్మస్థైర్యాన్ని కలిగించాలని, రాష్ట్రంలో విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించాలని తీర్మానించడం జరిగింది. సమావేశంలో సత్తెనపల్లి ప్రాంతీయ పరిధిలో గల సత్తెనపల్లి, ముప్పాళ్ళ, రాజుపాలెం, బెల్లంకొండ మండలాల నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది. కార్యక్రమంలో పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్ కె.కరిముల్లా, ఆర్థిక కార్యదర్శి ఇ. ఏమండీ, సీనియర్ నాయకులు జె శ్రీనివాస్ రావు, ఏరియా కార్యదర్శులు కె రామలింగయ్య, భీష్మారావు, యస్.రాఘవ సీనియర్ నాయకులు సిహెచ్.భానుమూర్తి, కేజీబీవీ రాష్ట్ర నాయకులు శేష లత, అర్చన, మంజువాణి, ఏఐటీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్ రావు, సత్తెనపల్లి ఏరియా పరిధిలోగల నాలుగు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ఎం రెహమాన్, కె.సురేష్ పి.రామారావు, కె.పురుషోత్తం ఎస్ కె.నుహానుల్లా, బి.స్వాతి బాయ్, పి.నాగవేణు, టి.అచ్చయ్య, ఎమ్.అప్పారావు, టి.రాజు, జి.సాల్మన్ రాజు, భాగ్యలక్ష్మి, ఎస్ కె సుభాని, రవి తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ డీఎం కార్యక్రమం

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ పరిసర ప్రాంత ప్రయాణికులకు మెరుగైన సేవలు, సౌకర్యాలు కల్పించాలని వినుకొండ డిపో మేనేజర్ బి.కోటేశ్వరరావు నాయక్ ఈ నెల 10వ తేదీన ఉదయం 11నుండి 12గంటల మధ్యలో డయల్ యువర్ డీఎం నిర్వహిస్తారన్నారు. కావున ప్రయాణికులు తమ విలువైన సలహాలు సూచనలు తెలియజేసి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 919959225431 నెంబరుకు ఫోన్ చేయాలన్నారు.

వనమహోత్సవాలు ఐక్యతను పెంపొందిస్తాయి

విశాలాంధ్ర-వినుకొండ: బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తీక మాస వనమహోత్సవాలు వెల్లటూరు రోడ్డు నందుగల బెజవాడ గార్డెన్స్‌లో నిర్వ హించినట్లు ట్రస్ట్ చైర్మన్ బెజవాడ వెంకట నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్య అతిథిగా వినుకొండ సీఐ ఎస్.సాంబశివరావు మాట్లాడుతూ కార్తీక మాస సహ పంక్తి భోజనాలు ప్రజలలో ఐక్యతను, సేవా స్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ భోజనాల వలన క్రమశిక్షణ పట్టుదల, ఆధ్యాత్మిక విలువలు పెరుగుతాయని తెలిపారు. మన కర్తవ్యం మనం నిర్వహిస్తే ఆనందం కలుగుతుందని, తోటి వారికి సహాయపడినప్పుడు బ్రహ్మానందం కలుగుతుందని హితవు పలికారు. ఐకమత్యంతో పాటు ప్రేమ ఆప్యాయత, నైతిక విలువలు పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాసాగరి ట్రస్ట్ అధ్యక్షులు కూచి రామాం జనే యులు, వినుకొండ అభివృద్ధి సంఘం అధ్యక్షులు జె.మాల్యాద్రి, ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల హక్కుల సంఘం అధ్యక్షులు తోట హనుమ, సేవా తత్పరులు టెక్నో కార్ట్ కొల్లి శివ, పాంచ్ జన్య స్కూల్ డైరెక్టర్ లగడపాటి శ్రీనివాసరావు, ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ శర్మ, ప్రధానోపాధ్యాయులు జి.నాగేంద్రుడు, డాక్టర్ మీరావలి, కళాశాల అధ్యాపకులు గంగవరపు శ్రీనివాసరావు, ఉత్తమ ఉపాధ్యాయులు మాదాల వెంకట రామ కోటేశ్వరరావు, 19వ వార్డు కౌన్సిలర్ ఎం.ఎస్.కె. భాషా, ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎం గంగవరపు వెంకాయమ్మ, ఉపాధ్యా య నాయకులు, పట్టణ ప్రముఖులు హాజరైనట్లు తెలిపారు.

పెన్షన్లు పెంచి ఇవ్వాలని కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: సామాజిక పెన్షన్ అయినా వృద్ధాప్యం, వితంతు, ఒంటరి మహిళ పెన్షన్లు పెంచి ఇవ్వాలని, ప్రస్తుతం ఇస్తున్న రూ.2750 ఏమాత్రం సరిపోవట్లేదని పెరిగిన ధరలకు అనుగుణంగా వీరికి రూ.6వేలు ఇవ్వాలని, వికలాంగులకు రూ.7వేలు ఇవ్వాలని వినుకొండ 1వ వార్డులో సీపీఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో వీధి వీధిన తిరుగుతూ కరపత్రాలు పంచుతూ అర్జీలు రాస్తూ విస్తృత ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, కొప్పరపు మల్లికార్జున, 1వ వార్డు సిపిఐ శాఖ సభ్యులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 82 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-మాచర్ల: స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ వేదికపై 82 కేసులు పరిష్కారమైనట్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్ శారద తెలిపారు. కక్షి దారులు సులువుతరంగా రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ వేదికలు దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా సివిల్ 14, క్రిమినల్ 60, ముందస్తు వేజ్యం 82, మొత్తం 82 కేసులు పరిష్కారమయ్యాయన్నారు. వాటి విలువ రు.1,05,57,000:00 లు ఉంటుందన్నారు. కార్యక్రమంలో బెంచ్ సభ్యునిగా వడ్డేంగుంట్ల ఏడుకొండలు వ్యవహరించగా, ప్రభుత్వ న్యాయవాది జి వెంకటేశ్వర్లు, మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు మెట్టు గోవిందరెడ్డి, సీనియర్ న్యాయవాదులు శీలం వెంకటేశ్వర్లు అందుగుల బాలజోజి, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కవి పాపారావుకు ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలను ఆహ్వానం

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో ముత్తనపల్లి గ్రామానికి చెందిన కవి, రచయిత గార్లపాటి పాపారావుకు ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలకు ఆహ్వానం వచ్చింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో కవి, రచయిత పాపారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన, ఐయస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 16,17తేదీలలో పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెం లో జరిగే ప్రపంచ స్థాయి కవితా గానం కార్యక్రమానికి ఆహ్వానం అందిందని అన్నారు. గతంలో తాను ఉమ్మడి గుంటూరు జిల్లా బహుజన సాహిత్య అకాడమీ కన్వీనర్‌గా పనిచేస్తానని అన్నారు. ప్రస్తుతం పల్నాడు జిల్లా బాలరంజని ప్రచార కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పాపారావుకు అభినందనలు తెలిపారు.

ఘనంగా కార్తీక వనసమారాధన

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక బాలత్రిపుర సుంద రీసమేత శంకరస్వామి దేవస్థాన ఆవరణలో శని వారం కార్తీక వనసమారా ధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డికి వైసిపి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రామస్థులందరు కలిసి కార్తీకమాసం లో కార్తీక వనసమారాధన కార్యక్రమాలు జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. దీని వలన గ్రామస్తులలో ఐక్యత, స్నేహభావము కలుగుతాయని అన్నారు. ప్రతి సంవత్సరం ఈ విధంగా కార్తీక వనసమారాధన కార్యక్రమాలు జరుపుకోవాలని అన్నారు. ఆలయ ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. సుమారు నాలుగువేల మందికి పైగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువజన విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడు పడాల శివారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ గెల్లి చిన కోటిరెడ్డి, మాజీ రేషన్ డీలర్ గెల్లి కోటిరెడ్డి, విఆర్ఓ పడాల సుబ్బారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కురుగంటి శ్రీనివాసరెడ్డి, వైసిపి మండల నాయకులు పచ్చవ రవీంద్రబాబు, పమ్మి కోటిరెడ్డి, పడాల రమణారెడ్డి, పడాల హనిమిరెడ్డి, ఆలయకమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అత్యంత పవిత్రం.. కార్తీకమాసం

విశాలాంధ్ర-దుర్గి : అన్ని మాసాల్లో కెల్లా అత్యంత పవిత్రమైన మాసం కార్తీక మాసమని ఆధ్యాత్మిక వేత్త వి.ఎల్.ఎన్ మూర్తి అన్నారు. శ్రీసత్యసాయి నారాయణ సేవ అన్నదాన పథకం ఆధ్వర్యంలో దుర్గిలోని శ్రీసత్యసాయి మందిరంలో శనివారం కార్తీక వన భోజనాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మికవేత్త మాట్లాడుతూ కార్తీక మాసంలో చేసే ఏ పనైనా ఆరోగ్యవంతంగా, ఊసరి చెట్టు కింద చేసే వనభోజనాలు పవిత్రతను సంతరించుకుంటాయని, ఈ మాసంలోనే శివుడు త్రిపుర రాక్షసుడుని అంతమోదించాడని, మనము చేసే భక్తి జ్ఞానాన్ని కలిగి ఉండాలన్నారు. దేవుని అనుగ్రహం పొందే సాధన చేయాలని, అనుగ్రహం పొందని సాధన వ్యర్థమన్నారు. తొలత విష్ణుమూర్తి, సత్యసాయి, శ్రీరిష్టి బాబా పటాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ కో-ఆర్డినేటర్ కొల్లిపర వెంకట సుబ్బారావు, జిల్లా ఆధ్యాత్మిక కన్వీనర్ కైలాష్, జిల్లా ఆధ్యాత్మిక మహిళా కన్వీనర్ కోకిల వాణి, పలుచూరి సుబ్బారావు, నాగేశ్వరావు, చీదెళ్ళ రత్తయ్య, బచ్చు క్రిష్ణమూర్తి, శ్రీరాం మల్లిఖార్జునరావు, కె.పద్మావతి, పి.అన్నపూర్ణ, పి.నగేష్ పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

సీఎందే తుది నిర్ణయం: డొక్కా

విశాలాంధ్ర-తుళ్లూరు : తాడికొండ అసెంబ్లీ స్థానంలో వైసీపీ అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేయాలనేది సీఎం జగన్‌మోహన్ రెడ్డి అభీష్టం మేరకు జరుగుతుందని గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మరోసారి స్పష్టం చేశారు. టికెట్ ఎంపికపై తుది నిర్ణయం సీఎందేనన్నారు. శనివారం రాజధాని ప్రాంతం వెంకటపాలెంలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో డొక్కా విలేకరులతో మాట్లాడారు. మాజీ మంత్రి మేకతోటి సుచరితకు తాడికొండ అసెంబ్లీ సీటు కేటాయిస్తారని ప్రచారం జరుగుతోందని విలేకరులు ఆయన వద్ద ప్రస్తావించగా తాడికొండ నియోజకవర్గంకు సంబంధించిన ప్రతి అంశం ముఖ్యమంత్రి దృష్టిలో ఉందని అన్నారు. కత్తెర సురేష్ కుమార్‌ను నియోజకవర్గ సమన్వయకర్తగా తొలగించినట్లేనా అని అడగ్గా తనకు తెలియదని, ఏది ఏమైనా సీఎం నిర్ణయమే ఫైనల్ నేను ప్రస్తుతం వివిధ దేవాలయాలను సందర్శించుకునే పనిలో ఉన్నానని బదులిచ్చారు. సమన్వయకర్తగా తిరిగి మళ్లీ మిమ్మల్నే నియమిస్తారని భావిస్తున్నారా.. అన్న ప్రశ్నకు కూడా తనకు తెలియదని సమాధానమిచ్చారు. జూన్ 1న జరిగే వెంకటేశ్వర స్వామి దేవస్థానం వార్షికోత్సవం నాటికి భక్తులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పిస్తామన్నారు. డొక్కా వెంట వైసీపీ నాయకులు నాయుడు నాగేశ్వరరావు, భోగినేని అప్పారావు, గాదె నాగేశ్వరరావు, జమ్ముల శ్రీనివాసరావు, ఎం.వెంగళరెడ్డి, తోకల నాగేశ్వరరావు, సుంకర శ్రీనివాసరావు, రాజేష్ ఉన్నారు.

పారిశుధ్య పర్యవేక్షణ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాల్లో డిప్యూటీ కమిషనర్ శివారెడ్డి శనివారం ఉదయం పర్యటించారు. నాంచారమ్మ చెరువు, శ్రీనివాస్ మహల్ ప్రాంతాల్లో పారిశుద్యాన్ని పర్యవేక్షించారు. చెత్త పూడికలు, మురుగు పూడికలు ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించి సిబ్బందికి అందించాలని ప్రజలకు సూచించారు.

జాతీయ స్థాయికి ఎన్నికైన పిల్లల ప్రాజెక్టులు

విశాలాంధ్ర-తాడేపల్లి: పర్యావరణంపై పిల్లలకు అవగాహన కలిగించి పర్యావరణ పరిరక్షణ కోసం మనం చేయవలసిన పనులను అన్వేషించే నిరంతర ప్రక్రియలో భాగంగా విప్రో సంస్థ వారు ప్రతీ సంవత్సరం విప్రో బయో డైవర్సిటీ, వేస్ట్ మానేజ్మెంట్ అంశాలపై అరవింద మోడల్ స్కూల్ విద్యార్థులు చేసిన ప్రాజెక్టులు, అరవింద కుంచనపల్లి హై స్కూల్ విద్యార్థులు చేసిన బయో డైవర్సిటీ ప్రాజెక్ట్, అరవింద సిబిఎస్ఈ స్కూల్ వారు చేసిన నీటిని పరిరక్షించడం అనే అంశం పై చేసిన ప్రాజెక్టు ఇవి నాలుగు రాష్ట్ర స్థాయిలో ఎన్నుకోబడిన 7 ప్రాజెక్టులలో స్థానాన్ని సంపాదించాయి. అనంతరం నిర్వహింపబడే ఆన్లైన్ ఇంటర్వ్యూల ద్వారా వీరిని జాతీయ స్థాయిలో ఎన్నుకోవడం జరుగుతుందని విప్రో సంస్థ వారు తెలియజేసారని ప్రిన్సిపాల్ ఇంద్రాణి శనివారం ఓ ప్రకటనలో తెలియజేశారు.

హెచ్ఐవీ రోగులకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: స్థానిక గుండయ్య తోట లోని రోష్ని సర్వింగ్ సొసైటీలో హెచ్ఐవీతో జీవించే చిన్నారులకు ఆరా ఫౌండేషన్ ఆర్థిక సహకారం పౌష్టిక ఆహారాన్ని శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆడిటర్ సీహెచ్ వెంకట్ పాల్గొన్నారు. వెంకట్ మాట్లాడుతూ పిల్లలు అందరూ మంచి ఆహారపు అలవాట్లను పాటిస్తూ మానసిక ధైర్యం కలిగి వుండాలని అన్నారు. అనంతరం షేక్ జిలానీ భాష మాట్లాడుతూ ఈ చిన్నారులకు ప్రతి నెల రెండవ శనివారం పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని, ప్రతి నెల రెండవ గురువారం పరిసర ప్రాంతాలలో హెచ్ఐవీ తో జీవించే వారికి మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణ, సుధాకర్ అనిత, నయీం తదితరులు పాల్గొన్నారు.

తుపాను బాధితులకు తక్షణ సాయం అందించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తుఫాన్ కారణంగా సర్వస్వాన్ని కోల్పోయిన బాధితులకు పూర్తి స్థాయిలో ప్రభుత్వం అండగా నిలవాలని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి కోరారు. ఈ మేరకు స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నష్టాలకు సంబంధించిన ఎన్యుమరేషన్ ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని, ఈ లోగా బాధితులకు తక్షణ సాయం అందించాలని కోరారు. లక్షలాది ఎకరాల వరి పంట నీట మునిగిందని, కొన్నిచోట్ల కోసి పొలాల్లో వేసిన ఓదెలు నీళ్లలో తేలుతూ కనపడుతున్నాయని చెప్పారు. కళ్లాల్లో పోసిన ధాన్యం కూడా తడిసి ముద్దయిందని, వేల రూపాయల పెట్టుబడితో పాటు ఆరుగాలం పడ్డ కష్టం నీళ్లపాలు కావడంతో రైతాంగం గుండెలు బాదుకుంటుందన్నారు. మిర్చి, పొగాకు, పసుపు, బొప్పాయి, అరటి వంటి పంటలు, తోటలకు జరిగిన నష్టం అపారమని, రైతుల వద్ద ఉన్న దాన్యం ఏ స్థితిలో ఉన్నా భేషరతుగా కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తేమ శాతం ఎక్కువగా ఉందనో..ఇతర నాణ్యతా ప్రమాణాల పేరు చెప్పో మీనమేషాలు లెక్కించకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

హిందూ ఫార్మశిలో రేపు తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక హిందూ ఫార్మశి కళాశాల నందు ఈ నెల 11 సోమవారం ఉదయం 10గంటలకు డి.ఫార్మశి, బి.ఫార్మశి, ఎం.ఫార్మశి, ఫార్మా.డి మొదటి సంవత్సరం తరగతుల ప్రారంభం కానున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తరగతుల ప్రారంభోత్సవానికి గుంటూరు జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు ముఖ్య అతిథిగా రానున్నట్లు చెప్పారు. అదేవిధంగా కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూధనరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడనున్నారని, అలాగే 2023-24 అకడమిక్ సంవత్సరానికి కళాశాలలో డి.ఫార్మశి, బి.ఫార్మశి, ఎం.ఫార్మశి, ఫార్మా.డి. కోర్సులలో ప్రవేశం పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కళాశాలలో ఉన్న ప్రయోగ శాలలు, గ్రంధాలయం, కంప్యూటర్ ల్యాబ్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, యానిమల్ హౌస్ లాంటి మౌలిక వసతులు గురించి తెలియజేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

టీడీపీ మేనిఫెస్టో కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: "బాబు షూరిటీ - భవిష్యత్తు" గ్యారెంటీలో భాగంగా టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కలిసి ప్రవేశపెట్టిన పథకాలను పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు శనివారం 15, 16, 20 వార్డులలో ఇంటింటికి తిరిగి మినీ మేనిఫెస్టో కరపత్రాలను యూనిట్ ఇన్చార్జ్ యువ నాయకులు షేక్ జానీ ఆధ్వర్యంలో పంచి వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా జానీ మాట్లాడుతూ మరో 100 రోజుల్లో తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం రాబోతుందని ఈ నియంత పాలన నుండి విముక్తి లభించబోతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, నిరుద్యోగులు, భవన నిర్మాణ కార్మికులు, రోజువారి కార్మికులు తదితర బడుగు బలహీన వర్గాలు ఈ ప్రభుత్వంలో తీవ్రంగా నష్టపోయారని ప్రశ్నిస్తే కేసులు, ఆపై దాడులు ఈ ప్రభుత్వంలో నిత్య కృత్యమైపోయాయని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకట్రావు, బాండ్ టైలర్, బొంకురి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పానయ్య కుటుంబానికి ముప్పాళ్ల పరామర్శ

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నేత చల్లపల్లి పానయ్య కుటుంబ సభ్యులను శనివారం సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పరామర్శించారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ 50 సంవత్సరాల నుంచి పార్టీలో పనిచేస్తూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసి ఆనాటి నుంచి ఈనాటి వరకు కుటుంబ సభ్యులతో కష్టపడుతున్న పానయ్య సేవలు అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ సీపీఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎస్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రెహమాన్, అప్పారావు

విశాలాంధ్ర-సత్తెనపల్లి: సత్తెనపల్లి శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక స్థానిక పట్టణం పట్టణంలోని బాలికోన్నత పాఠశాల నందు జరిగినది. సత్తెనపల్లి ప్రాంతీయ కార్యదర్శి షేక్ మహబూబ్ సుభాని (సుబ్బు) అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర పూర్వ అధ్యక్షులు సిహెచ్ జోసెఫ్ సుధీర్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎం సుభాని, జె గంగాధర్ బాబు, పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎల్‌వి రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి యు.చంద్రజిత్ యాదవ్, గుంటూరు జిల్లా అధ్యక్షులు డి పెదబాబు, గౌరవాధ్యక్షులు ఎస్ కె కరిముల్లా ఆర్థిక కార్యదర్శి ఈ ఏమండీ పాల్గొన్నారు. కార్యక్రమంలో నూతన కార్యవర్గ ఎంపిక ఏకగ్రీవంగా గౌరవ అధ్యక్షులుగా జి సాల్మన్ రాజు, మండల శాఖ అధ్యక్షునిగా ఎస్ఎం రెహమాన్, మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా మోదుగుల అప్పారావు, ఆర్థిక కార్యదర్శిగా పి వెంకయ్య, మహిళా కార్యదర్శిగా కె.భాగ్యలక్ష్మి, జిల్లా కౌన్సిలర్లుగా కె సురేష్, ఎస్ ఎమ్ సుభాని, షేక్.మహబూబ్ సుభాని(సుబ్బు), టి రాజు, పి నాగవేణు, వి.నాగరాజు, బి వెంకటేశ్వరరావు, బి.నరసింహారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం అనంతరం అధ్యక్షులు ఎస్ఎం రెహమాన్, ప్రధాన కార్యదర్శి మోదుగుల అప్పారావు మాట్లాడుతూ మండలంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు.

వైసీపీ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలం లోని వేల్పూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, యువ పారిశ్రామి కవేత్త బోయపాటి రామాంజనేయులు వైసీపీని వీడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బోయపాటి రామాంజనేయులు మాట్లాడుతూ సోనియా గాంధీ జయంతి రోజున పార్టీలో చేరటం చాలా సంతోషంగా ఉందన్నారు. రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు సకాలంలో పూర్తి చేయడం వంటి రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన మైలురాళ్ల కోసం పోరాడుతానని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలోకి 40 కుటుంబాలు

విశాలాంధ్ర-మాచర్ల: కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ 78వ పుట్టిన రోజు వేడుకలను ఆ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో బర్త్ డే కేకును కట్ చేశారు. అనంతరం డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నిస్వార్థ రాజకీయాలతో ప్రజలకు సేవలు అందించే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. పదవులు ముఖ్యం కాదు పేదల అభ్యున్నతి కోసం పనిచేయడం ప్రధానం అని నిరూపించిన వ్యక్తి సోనియాగాంధీ అని అన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని గ్రహించి పలు పార్టీల నుంచి ప్రజలు భారీగా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే కొత్తపల్లి గ్రామానికి చెందిన 40 కుటుంబాలు కొమ్ము కోటేశ్వరరావు, ఆలేటి శామ్యూల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి వారికి పార్టీ కండువాతో స్వాగతించినట్టు ఆయన తెలిపారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. షైక్ బాబు, వంగపాటి నాగరాజు, రాగిడి ప్రతాప్ బాబు, ఆదిరెడ్డి, దొడ్డా శ్రీనివాసరావు, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి రత్నాల చెరువులో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ నాయకులు ఏలే హేమ సుందరరావు ఆధ్వర్యంలో శనివారం మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ కుర్రా పున్నారావు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు దీపాల ద్రాక్షాయని, నాయకులు అమర సుధాకర్, ఈమని శివ, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
E.P. 15/2022 in O.S. No.191 / 2021
బిట్వీన్ :
అవులపాటి వెంకట సుబ్బయ్య ...డి.హెచ్.ఆర్/వాది
ఎదరి
యాదాల పవన్ కుమార్. ...జె.డి.ఆర్/ప్రతివాది
టు:
ఈ దిగువ తెల్పబడిన షెడ్యూలు దాఖలా ఆస్తిని పై తెల్పబడిన శ్రీయుత కోర్టువారి ఎదుట డి.18-12-2023న ఉ॥గం॥10-30ని॥ల నుండి సాయంత్రం గం॥5-00లోపు బహిరంగ వేలం వేయబడును. కావున వేలంలో పాల్గొన దలచిన వారు పై చెప్పబడిన కోర్టువారి ఎదుట హాజరై పాడుకొన వచ్చును.
షెడ్యూలు ఆస్తి వివరం: గుంటూరు జిల్లా, ప్రస్తుతం పల్నాడు జిల్లా, నరసరావుపేట రెవిన్యూ డివిజన్, వినుకొండ సబ్.డివిజన్ వినుకొండ(మం), వినుకొండ మున్సిపాలిటి పరిధి, వినుకొండ రెవిన్యూ యస్.నెం.505/6, డోర్.నెం.31-594, అసెస్మెంట్ నెం.1131004010, ఏనుగుపాలెం పోవు రోడ్డులో గల 23-4చ.గ. స్థలంలో ఆర్.సి.సి. బిల్డింగ్‌కు హద్దులు. తూర్పు:శ్రీకాకుళం శ్రీను యొక్క ఫ్యాన్సీ షాపు, దక్షిణం: బూదాల వెంకట రామిరెడ్డి యొక్క ఖాళీ స్థలం, పడమర:గర్రె రామారావు యొక్క కిరాణా షాపు, ఉత్తరం: రోడ్డు.
డి.హెచ్.ఆర్. విలువ: రూ. 8,00,000/-
అమీనా విలువ : రూ. 9,00,000/-
వేలం తేది: 18-12-2023
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
జెట్టి తిరుపతిరావు
డి. హెచ్.ఆర్ తరపు న్యాయవాది, వినుకొండ
9440849279, 8328504484

వెల్ డన్ కొండయ్య: చంద్రబాబు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మిచౌంగ్ తుఫాను ప్రభావంతో నష్ట పోయిన ప్రజానీకాన్ని పరామర్శించడానికి జిల్లా పర్యటనకు విచ్చేసిన తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును నియోజకవర్గ తెదేపా ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య కలిశారు. తుఫాన్ కారణంగా తీవ్ర పంట నష్టం జరిగిన రైతాంగానికి అండగా నిలవడానికి,ధైర్యం చెప్పడానికి చంద్రబాబు చేస్తున్న పర్యటనలో కొండయ్య పాల్గొన్నారు. నియోజకవర్గంలో జరిగిన నష్టం గురించి వినతిపత్రం ఇచ్చి చీరాల పరిస్థితిని వివరించారు. నియోజకవర్గంలో తుఫాను సహాయం అందలేదని ప్రజలు ఆందోళన చేస్తున్న విషయం చంద్రబాబుకు వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో బాగా పని చేస్తున్నారని, ప్రజల్లోకి వెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ముందుకు వెళ్లాలని వెల్ డన్ కొండయ్య అని అన్నట్లు సమాచారం.

కావూరికి పరామర్శ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న మండలం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డిని శాసన సభ్యులు కరణం బల రామ కృష్ణ మూర్తి పరామర్శించారు. ఈ సందర్భంగా వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్‌తో వీడియో కాల్ ద్వారా మాట్లాడించారు. ఈ సంద ర్భంగా వెంకటేష్ ధైర్యంగా ఉండమని కావూరికి తెలిపారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాస రావు, మండలం పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాల రెడ్డి, కావూరి యదలారెడ్డి, బుర్ల సాంబశివరావు, పిట్టు పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

బాబు పర్యటనకు వెళ్లిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర - యద్దనపూడి : తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించేందుకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పర్చూరు నియోజకవర్గంలో పర్యటిస్తున్నందున కార్యక్రమంలో పాల్గొనేందుకు యద్దనపూడి మండలం నుంచి టిడిపి శ్రేణులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు తరలి వెళ్లారు. సుమారు 200 ద్విచక్ర వాహనాలలో నాయకులు కార్యకర్తలు పర్యటనలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వర రావు, గుదే తారక రామారావు రావిపాటి సీతయ్య కొరటాల వంశీ కృష్ణ, కోయ సతీష్, ఈరపనేని వాసు, సూరిశెట్టి శ్రీనివాసరావు షేక్ బాజీ, రాయుడు, సింగ్ చంద్రశేఖర్, ఈదల అనిల్‌కుమార్,నిమ్మల సాంబశివరావు, పెరవల్లి వెంకట్రావు తదితరులు ఉన్నారు.

డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - చీరాల : ప్రయాణికులను ఒకచోట నుంచి మరోచోటికి చేరవేసే సమయంలో ఆటో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని చీరాల ఒకటవ పట్టణ సీఐ శేషగిరిరావు అన్నారు.శనివారం నో యాక్సిడెంట్ డే సందర్భంగా చీరాల గడియార స్తంభం సెంటర్లో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానానికి చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉంటుందని ఏమరుపాటుగా ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.ఆల్కహాల్ సేవించి డ్రైవింగ్ చేయరాదని,ట్రాఫిక్ నిబం ధనలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ ఐ గోపి,పోలీస్ సిబ్బంది,ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలు వినియోగించుకోండి

విశాలాంధ్ర - చీరాల : కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలలో అమలు చేస్తున్న పథకాలను ప్రజలు ఉపయోగిం చుకొని గ్రామాలను అభివృద్ధిపథంలో నడిపించాలని వికసిత్ భారత్ చీరాల మండల రూట్ ఆఫీసర్ షేక్ ఇమ్రాన్ అన్నారు. భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు కావూరివారిపాలెం, ఈపూరుపాలెం గ్రామ పంచా యతీలలో 'వికసిత్ భారత్'కార్యక్రమాన్ని చీరాల మండల రూట్ ఆఫీ సర్ షేక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామ పంచాయతీలలోని స్కూల్స్,అంగన్వాడి కేంద్రాలు, హౌసింగ్, మెడికల్, గ్రామ పంచాయతీల నిధులకు సంబంధించి ప్రజ లకు డిజిటల్ స్క్రీన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో మండల హౌసింగ్ ఏఈ బి శ్రీనివాస రావు, అంగన్వాడి సూపర్ వైజర్,విజయలక్ష్మి ,పంచాయతీ కార్యద ర్శులు టి.వెంకటేశ్వ రరావు, షేక్ గౌసియా గుల్జార్ బేగం,అంగన్వాడి టీచర్లు,ఏఎన్ ఎంలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే శ్రీదేవి

విశాలాంధ్ర - బాపట్ల : టీడీపీ కార్యాలయంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుని తాడికొండ వైసీపీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛ అందజేశారు. అనంతరం బాపట్ల పర్చూరు తుఫాను ముంపు ప్రాంతాల పర్యటనలో చంద్రబాబు, పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.

విద్యార్థులకు కొత్త పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - వేమూరు : మిచౌంగ్ తుఫాన్ కారణంగా వర్షాలకు విద్యార్థుల పాఠ్య పుస్తకాలు తడిస్తే వాటి స్థానం లో కొత్త పుస్తకాలు అందించి విద్యార్థులకు తోడ్పడాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ సూచించారు. శనివారం వేమూరులో తుఫాన్ కారణంగా నీటి పాలైన గృహాలను ఆయన సందర్శించారు. ఆయా కుటుంబాల్లో విద్యార్థుల వివరాలు తెలుసుకొని, వారికి తడిసిన పుస్తకాలను గుర్తించి వాటి స్థానంలో కొత్త పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను కారణంగా విద్యార్థుల పుస్తకాలు తడిసిపోయినట్లు సామాజిక మాధ్య మాల్లో తెలుసుకొన్నానని, విద్యార్థులను ఆదుకోవాలనే ఉద్దేశంతో పాఠశాల విద్యా కమిషన్ ఆధ్వర్యంలో తడిసిన పుస్తకాల స్థానంలో కొత్త పుస్తకాలు అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా వేమూరులోని అంబేద్కర్ నగర్ కాలనీలో విద్యార్థుల గృహాలు సందర్శించి కొత్త పుస్తకాలు అందించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లల చదువుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని వివరించారు. ఆయనతోపాటు జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులున్నారు.

రైతులకు నష్టపరిహారం అందించాలి: సీపీఐ

విశాలాంధ్ర - నిజాంపట్నం : తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వారి పంటను నష్ట పోయిన దేవాదాయ ధర్మాదాయ భూముల కౌలు రైతుల కౌలు రద్దు చేసి, నష్టపరిహారాన్ని అందించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు, సీపీఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరం మండలం చినమట్లపూడి గ్రామంలో తుఫాన్‌కు నేల వాలి దెబ్బతిన్న వరిపొలాలను శనివారం సీపీఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా నేలవాలిన, ఓదెల రూపంలో ఉన్న వరి పంట, వర్షపు

నీటిలో నానుతూ వస్తున్న మొలకలను చూసి రైతులు కన్నీరు పెడుతున్న దేవాదాయశాఖ అధికారులు కాని, రెవిన్యూ అధికారులు గాని నీట మునిగిన తమ పంటలు వైపు కన్నెత్తి చూడలేదని రైతులు ఆవేదన చెందుతున్నారని వారు అన్నారు. దేవాదాయశాఖ, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి పంట నష్టాలను నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మండే శ్రీనివాసరావు, దేవాదాయ కౌలు రైతులు షేక్ సత్తార్, నబీ తుమ్మా ఏడుకొండల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల్ని ఆదుకుంటున్నది వైసీపీ ప్రభుత్వమే: మంత్రి

విశాలాంధ్ర-కొల్లూరు: వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రకృతి విపత్తుల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటున్నది వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాత్రమేనన్న విషయాన్ని మాజీ సీఎం చంద్రబాబునాయుడు గమనించాలని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖా మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. శనివారం కొల్లూరులోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన విలేకరుల సమవేశంలో చంద్రబాబునాయుడు తుపాను ప్రభావిత ప్రాంతాలలో చేస్తున్న వ్యాఖ్యలను ఖండించారు. తుపాను కారణంగా రైతులకు తీవ్ర నష్టం ఏర్పడటం హృదయ విదారకర అంశమన్న ఆయన, ప్రకృతి విపత్తులను అడ్డుకునే అవకాశం లేదు కనుక పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం ఇచ్చి ఆదుకునే విషయంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందన్నారు. వ్యవసాయమే దండుగ,

వ్యవసాయం చేయవద్దని ఉచిత సలహాలు ఇచ్చే చంద్రబాబు రైతులను పరామర్శించేందుకు చేస్తున్న ఓదార్పు యాత్రనే ఒట్టి దండుగ అని విమర్శించారు. రైతుల ఓదార్పు యాత్ర పేరుతో ఆయన తనను ప్రజలు ఓదార్చాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజాధనాన్ని దిగమింగిన గజ దొంగ చంద్రబాబునాయుడు అని, ఆయన చేసిన అవినీతికి ఆధారాలు ఉన్నాయన్నారు. తన మోసాలను కప్పిపుచ్చుకునేందుకు రైతుల పరామర్శ పేరుతో పర్యటనలు చేస్తున్న చంద్రబాబు రైతులకు కల్పిస్తున్న భరోసా ఏమిటో తెలపాలని డిమాండ్ చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రకృతి విపత్తులు సంభవిస్తే రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా ఉన్న వ్యక్తి నేడు ప్రతి రైతుని ఆదుకుంటున్న తమ ప్రభుత్వాని విమర్శించే హక్కులేదన్నారు. తుపాను కారణంగా ఎటువంటి అసాధారణ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఎం వైఎస్. జగన్ అధికారులను నిరంతరం అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టడం కారణంగా ఎటువంటి ప్రాణ నష్టం సంభవించకుండా ఘోర విపత్తు నుంచి బయట పడగలిగామన్నారు. చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి అయితే రైతాంగాన్ని ఆదుకోవడానికి తమ సమయంలో ఎటువంటి సహాయం చేయలేదన్న నగ్న సత్యాన్ని ఒప్పుకుని ప్రభుత్వానికి సూచనలు ఇస్తే మంచిదన్నారు. సమావేశంలో వేమూరు ఎంపీపీ యల్లమాటి మోహన్, కొల్లూరు వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, వేమూరు మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, వైఎస్సార్ సీపీ నాయకులు ఆళ్లమూడి మధు, సింగం కృష్ణప్రసాద్, కరెపరపు జేసుదాసు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులను మోసం చేసిన జగన్

విశాలాంధ్ర - నిజాంపట్నం : తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అగ్రిగోల్డ్ బాధితులందరికి పూర్తిగా సొమ్ము చెల్లిస్తామని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల సందర్భంగా హామీలనిచ్చి అధికారంలోకి వచ్చిన వచ్చిన తరువాత మాట తప్పి మడమ తిప్పి అగ్రిగోల్డ్ బాధితులను మోసం చేశారని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ అసోసియేషన్ రేపల్లె ఏరియా కన్వీనర్ గొట్టుముక్కల బాలాజీ, జిల్లా కమిటీ సభ్యులు కేవీ సుబ్బారావు ఆరోపించారు. శనివారం నిజాంపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సభల్లో నేను విన్నాను నేను ఉన్నాను అని పలు సందర్భాలలో పదేపదే చెబుతూ అధికారంలోకి వచ్చిన ఆరునెలలో బాధితులందరికి పూర్తి స్థాయిలో డబ్బు చెల్లిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి నాలుగున్నర సంవత్సరాలు గడిచినా సొమ్ము చెల్లించడంలో విఫలం చెందారని ఆగ్ర

హం వ్యక్తం చేశారు. గత 9 సంవత్సరాల నుంచి సీపీఐ అండదండలతో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని అనేక శాంతియుత పోరాటాలు జరిపి మరణించిన బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున 142మంది బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇప్పించామన్నారు. రూ.20 వేల లోపు వారికి 906 కోట్ల రూపాయలు ఇప్పించామని వారు చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దీక్ష శిబిరానికి వచ్చి వారం రోజుల్లో రూ.1182 కోట్లను ఆరు నెలల్లో మిగిలిన వారందరికీ వడ్డీతో సహా ఇస్తానని కోర్టు సంగతి యాజమాన్యం సంగతి నేను చూసుకుంటానని చెప్పి మాట తప్పారని వారు విమర్శించారు. ఈ నెల 12న రేపల్లె తాలూకా కార్యాలయం వద్ద నిర్వహించనున్న అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు పి.నాగాంజనేయులు పాల్గొన్నారు.

జిల్లాలో చంద్రబాబు పర్యటన విజయవంతం

- అడుగడుగున జననీరాజనం
- నాలుగు నియోజకవర్గాల్లో పర్యటన
- రైతులకు మనోధైర్యం...క్యాడర్‌లో జోష్
- వేగేశన నరేంద్రవర్మకు బాబు ప్రశంసలు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లా పర్యటన సక్సెస్ అయ్యింది. శుక్రవారం శనివారాలు జిల్లాలోని వేమూరు, రేపల్లె, బాపట్ల, పర్చూరు నియోజకవర్గాల్లో మిచౌంగ్ తుపాను దాటికి నీట మునిగిన పంటలను పరిశీలించి రైతులకు మనోధైర్యాన్ని కల్పించారు. చంద్రబాబు పర్యటనలో పార్టీ క్యాడర్ అడుగడుగున ఉత్సాహంగా పాల్గొన్నారు. వేమూరులో మాజీమంత్రి నక్కా ఆనందబాబు, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, బాపట్ల ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు చంద్రబాబు పర్యటన విజయవంతం చేశారు. శుక్రవారం రాత్రి బాపట్ల బాబు బసకు వేగేశన పార్టీ కార్యాలయంలో అన్నీ ఏర్పాట్లు చేశారు. శనివారం ఉదయం పార్టీ పార్టీ ముఖ్య నాయకులకు జిల్లాలో పార్టీ గెలుపే లక్ష్యంగా దిశా నిర్దేశం చేశారు. చంద్రబాబుకు బాపట్ల నియోజకవర్గంలో గతంలో కంటే మెరుగైన ప్రజానీకం వెంటనడటవటంపై వేగేశనను అభినందించారు. ఉత్సాహంగా పనిచేయాలని వర్మకు బాబు సూచించారు. కంకటపాలెం, నరసాయపాలెంలో జనప్రభంజనం కనపించింది. దారిపొడవున బాబుకు పూలు చల్లుతూ మహిళలు హారతులు పట్టారు. చంద్రబాబు జిల్లా పర్యటన అటు బాధలో ఉన్న రైతులకు మనోధైర్యం, పార్టీ క్యాడర్‌లో జోష్ నింపింది.

చెరుకూరు సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

ప్రజలకు అభివాదం చేస్తున్న చంద్రబాబు, వేగేశన

చిన్నారిని ఎత్తుకున్న చంద్రబాబు

బాపట్ల 3వ వార్డులో వారం రోజులుగా వరద నీటిలో ఉన్న గిరిజన కాలనీ వాసులతో మాట్లాడుతున్న చంద్రబాబు

కోతకు గురైన సాకివాగును చూపిస్తున్న చంద్రబాబు

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

- ప్రతి రైతుకు పరిహారం అందిస్తాం
- రైతులపై చంద్రబాబుకు చిత్తశుద్ధి లేదు
- ఎంపీ మోపిదేవి విమర్శలు

విశాలాంధ్ర - రేపల్లె : అధైర్యపడొద్దు ప్రభుతం అండగా ఉందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రామారావు పేర్కొన్నారు. తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతు పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులను ఆదుకునేందుకు అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. రైతులకు పంట నష్టం జరిగితే గిట్టుబాటు ధర కల్పించారని గుర్తుచేశారు. గత నాలుగు రోజుల క్రితం తుపాను సృష్టించిన విలయానికి జిల్లాలోని చాలా ప్రాంతాల్లో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించి జిల్లా యంత్రాంగాన్ని, ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేశారని వివరించారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రభుత్వం బాధ్యతతో వ్యవహరిస్తూ రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. పంట నష్టం జరిగిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటన చేశారని చెప్పారు. వ్యవసాయం దండగ అన్న పెద్దమనిషి చంద్రబాబు నాయుడు తాను అధికారంలో ఉన్నప్పుడు కరువు కాటకాలు సంభవించలేదా అని ప్రశ్నించారు. కరువు చంద్రబాబు కవల పిల్లలని చమత్కరించారు. చంద్రబాబు రైతుల సమస్యల పట్ల సానుకూలంగా వ్యవహరించిన దాఖలాలు తాను అధికారంలో ఉన్నప్పుడు లేవన్నారు. అలాంటి వ్యక్తి నేను గట్టు గట్టుకు తిరుగుతున్నాను పంట నష్టం జరిగిందని మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పని భారం ఉన్నప్పటికీ రైతులను ఓదార్చేందుకు వచ్చారని చెప్పారు. ఏ పని పాట లేదు కాబట్టి చంద్రబాబు గట్టు గట్టు తిరుగుతూ ప్రభుత్వంపై ఆవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న 2014-15లో సంభవించిన హుదూద్,తిత్లి తుఫానుల్లో పంట నష్టం జరిగిన రైతులకు ఏ మేరకు న్యాయం చేశారో చెప్పాలన్నారు. చంద్రబాబు రైతులకు ఇవ్వాల్సిన బకాయిలను సీఎం జగన్మోహన్ రెడ్డి తీర్చారని గుర్తుచేశారు. రైతులకు ఇవ్వాల్సిన ఇన్పుట్ సబ్సిడీ రూ.960 కోట్లు పెండింగ్ పెట్టారని, సబ్సిడీ విత్తనాల బకాయి రూ.230 కోట్లు, సున్నా వడ్డీకి సంబంధించి రూ.1200 కోట్లు,474 మంది రైతుల ఆత్మహత్యలు చేసుకుంటే వారికి ఇవ్వాల్సిన పరిహారం రూ.24 కోట్లు, తిత్లీ తుఫాను పంట నష్టం రూ.200 కోట్లు, ఇలా మొత్తం రూ.6000 కోట్ల రూపాయలు పెండింగ్ బకాయిలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీర్చారని వివరించారు. ఆనాడు చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడానికి రైతులకు అనేక హామీలు ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. రూ.74 వేల కోట్లతో రైతుల పంట రుణమాఫీ చేస్తానని చెప్పి అధికారం వచ్చాక కేవలం రూ.1200 కోట్ల రూపాయలు మాఫీ చేశారని విమర్శించారు. రైతన్నను మోసం చేసిన ఘనత చంద్రబాబుదని ఆరోపించారు. తుపాన్‌లో పంట నష్టం జరిగితే అది ప్రభుత్వ వైఫల్యం అని తాను అధికారంలోకి వచ్చాక రైతులను ఆదుకుంటామని మరోసారి రైతులను మోసగించేందుకు పర్యటిస్తున్నారన్నారు. చిత్తశుద్ధి,అంకితభావంతో పనిచేసే నాయకుడు సీఎం జగన్ అన్నారు. అర్ధరాత్రి పంట పొలాలను పరిశీలిస్తూ ప్రభుత్వాన్ని నిందించడం తగదన్నారు. రైతులకు జరిగిన నష్టం ప్రతి రూపాయి చెల్లిస్తామని స్పష్టమైన హామీ జగన్మోహన్ రెడ్డి ఇచ్చారని తెలిపారు. చంద్రబాబు నాయుడు ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.ఎండోమెంట్ భూములు,ఈనాం రైతులు,కౌలు రైతులు,ఈ క్రాప్ నమోదు చేసుకొని వారిని సైతం పరిశీలించి పంట నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. రైతు సోదరులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుతం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

అసమర్థుడి ప్రభుత్వంలో రైతులకు సమస్యలు: చంద్రబాబు

విశాలాంధ్ర-పర్చూరు : రాష్ట్రంలో అసమర్థ ప్రభుత్వ పాలన వలన రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా విమర్శించారు. శనివారం తుపాను వలన నష్టపోయిన పంటలను మండలంలోని చెరుకూరు, రమణాయపాలెం, పోతుకట్ల, వీరన్న పాలెం, ఉప్పుటూరు, పర్చూరు, అడుసుమల్లి గ్రామాల వద్ద పరిశీలించారు. అలాగే, సాకి కాలువను పరిశీలించారు. చెరుకూరు, పర్చూరులో ప్రజలను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ తుపాను కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులకు వెంటనే నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్ గాల్లో తిరుగుతూ రైతుల సమస్యను గాలికి వదిలేశారని, రైతుల ఆత్మహత్యలకు కారణం ముఖ్యమంత్రి వైఖరేనని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, రహదారులు లేనందువలన హెలికాప్టర్‌లో తిరుగుతున్నారని విమర్శించారు. అన్నంపెట్టే రైతు అప్పుల పాలు అవుతున్నారని, రైతు రాజ్యం గెలుపు కోసం టీడీపీ, జనసేన కలిసి పనిచేస్తాయని తెలిపారు. అరాచక శక్తులు రాజ్యమేలుతున్నప్పుడు రాష్ట్ర ప్రజలు మొత్తం ఒకటి అవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. చెరుకూరులో పంట నష్టపోయిన రైతు గడ్డం శ్రీనివాసరావుకు రూ.2 లక్షల ఆర్థిక సహకారం అందిస్తామని ప్రకటించారు. చంద్రబాబు వెంట పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, చీరాల ఇన్‌ఛార్జ్ ఎం.ఎం.కొండయ్య, బాపట్ల ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్రవర్మ, బుచ్చయ్యచౌదరి, ఉండవల్లి శ్రీదేవి, జనసేన పర్చూరు ఇన్‌ఛార్జ్ పెదపూడి విజయకుమార్, బాపట్ల ఇన్‌ఛార్జ్ ఎన్.వెంకట శివన్నారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు ఉన్నారు.

దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర - చీరాల : దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చీరాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దేవరపల్లి రంగారావు అన్నారు. శనివారం కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ 77వ పుట్టినరోజు వేడుకలు స్థానిక అంబెద్కర్ సర్కిల్‌లోని రాజీవ్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కేంద్రంలో వున్నప్పుడు దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోయిందన్నారు. కాంగ్రెస్ స్థాపించిన ఎన్నో ప్రభుత్వ సంస్థలను కేంద్రంలోని బీజేపీ ప్రయివేటుపరం చేస్తూ ప్రభుత్వ ఆస్తులను నిర్వీర్యం చేస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు సోనియా గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకొని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. దేశ ప్రజల ఆలోచనలలో మార్పు మొదలైందని, చదువుకున్న యువత చొరవ తీసుకొని యువతను సన్మార్గంలో నడపాలన్నారు. ముందుగా సోనియా గాంధీ పుట్టినరోజు కేక్‌ను కాంగ్రెస్ మహిళా నాయకురాలు హెలినా గ్రేస్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం చీరాల పట్టణ యువజన అధ్యక్షుడిగా ఐనంపూడి అఖిల్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ యువజన అధ్యక్షులు పేర్లి బుజ్జిరాజు, రహమత్ అలీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు, కర్రెద్దుల సురేష్ బాపట్ల జిల్లా ప్రతినిధి,మేరుగ రమేష్ బాబు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి, జూటూరి కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు, బండ్లమూడి విజయ్ కుమార్ చీరాల పట్టణ అధ్యక్షులు, దాసి పీటర్ రమేష్ చీరాల నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు, పందరబోయిన సుబ్రహ్మణ్యం బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు, చీరాల మండల అధ్యక్షులు యర్రాకుల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ వేటపాలెం మండల అధ్యక్షులు యెనుముల సూర్య ప్రదీప్, పీటర్ రమేష్, షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

రైతుల్లో ధైర్యం నింపేందుకే బాబు పర్యటనలు

విశాలాంధ్ర - రేపల్లె : తుఫాన్ కారణంగా పంట నష్టం జరిగిన రైతుల్లో మనోధైర్యం నింపి,వారి కష్టాలు తెలుసుకునేందుకు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పంట పొలాలను పరిశీలిస్తున్నారని శాసనసభ్యులు అనగానే సత్య ప్రసాద్ అన్నారు. హుదూద్, తిత్లి తుఫానులు సంభవించినప్పుడు చంద్రబాబు ఆయా ప్రాంతాలకు వెళ్లి పునరుద్ధరణ పనులను సమర్థవంతంగా నిర్వహించిన గొప్ప నాయకుడని అన్నారు. అలాంటి నాయకుడిని అర్ధరాత్రి పొలాల పరిశీలన ఏంటని వైసీపీ నాయకులు మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. రైతుల కష్టాలను తెలుసుకొని మంచి మేనిఫెస్టో రూపొందించేందుకు అర్ధరాత్రి సైతం పంట పొలాల్లోనికి దిగి రైతుల సమస్యలు తెలుసుకోవటం బాబుకు రైతుల పట్ల ఉన్న అభిమానానికి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పంట పొలాలను పరిశీలించేందుకు గాలిలో వచ్చి, గాలిలో వెళ్లారని విమర్శించారు. రైతులతో మాట్లాడేందుకు బారికేడ్లు, పరదాలు ఏర్పాటు చేసుకుని రావటం దూరదృష్ట కరం అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి ప్రజలకు అవసరమా అని ప్రశ్నించారు.టిడిపి జనసేన సంయుక్త ప్రభుత్వం రాబోతుందని చెప్పారు. పంట నష్టం జరిగిన పొగరు రైతులతో పాటు ఆక్వా రైతులను కూడా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు పంతాన్ని మురళీధర్ రావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్థం లేని ఆరోపణలు చేస్తున్న చంద్రబాబు: కోన

విశాలాంధ్ర - బాపట్ల : ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు వైసీపీ ప్రభుత్వంపై అర్థంలేని ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. కోనచాంబర్‌లో శనివారం కోన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మిచౌంగ్ తుపాను ప్రభావం వల్ల జిల్లాలో ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం ముందస్తుగా అప్రమత్తమై పటిష్ట చర్యలు తీసుకుందన్నారు. బాపట్లలో పర్యటిస్తున్న చంద్రబాబుపై రైతులకు మనోధైర్యాన్ని కల్పించకుండా రైతు పక్షపాతిగా పాలన సాగిస్తున్న వైసీపీపై బురద జల్లుతున్నారన్నారు. గతంలో 2,500 కూడా ఎకరానికి ఇవ్వని చంద్రబాబు రైతుకు నేడు సాయం అందించాలనే నైతిక హక్కు లేదన్నారు. సీఎం జగన్ ప్రతి రైతును ఆదుకుంటామని స్పష్టమైన హామి ఇచ్చారన్నారు. చంద్రబాబు రాజకీయ జీవితంలో మాట మీద నిలబడేతత్వం లేదన్నారు. చంద్రబాబు అడిగినా అడక్కపోయినా సీఎం జగన్ సంక్రాంతి పండుగ లోపు ప్రతి రైతుకు ఇచ్చిన హామీ మేరకు న్యాయం చేస్తారని చెప్పారు. రాబోయే కాలంలో నల్లమడ డ్రెయిన్ ఆధునీకరిస్తామని చెప్పారు. డ్రెన్‌కు ఉన్న 7 మలుపులను సరి చేసి కాలువల్లో పూడికతీత చేపడతామన్నారు. బాపట్ల మండలం భర్తిపూడిలో ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం చేయటం దురదృష్టకరం అన్నారు. ఘటనకు ఎవరూ పాల్పడినా చట్టప్రకారం చర్యలు ఉంటాయని ఎటువంటి సందేహం లేదన్నారు. అవకాశవాద రాజకీయాలకు దూరంగా ఉండాలని మా నాయకుడు జగన్ తమకు నేర్పారన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు, మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, నాయకులు జోగి రాజా, అడె క్యాథీన్, చింతల రాజశేఖర్ తదితరులున్నారు.